క్లుప్తంగా

మేడం మీరు వెళ్లొద్దు

• బదిలీ అయిన ఉపాధ్యాయురాలి చుట్టూ చేరి బోరున విలపించిన విద్యార్థులు



వెళ్లొద్దంటూ రోదిస్తూ ఉపాధ్యాయురాలిని వేడుకుంటున్న విద్యార్థులు

హాలియా: హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఓరుగాల సరిత అనుముల మండలంలో కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలకు బదిలీ కావడంతో గురువారం రిలీవ్ అయ్యారు. 12 సంవత్సరాల నుంచి పాఠశాల బలోపేతానికి కృషి చేసిన ఉపాధ్యాయురాలు వెళ్లిపోతుంటే టీచర్‌ను పట్టుకుని ఒక్కసారిగా విద్యార్థులు బోరున విలపించారు. తన సొంత డబ్బులతో విద్యార్థులకు ఉచితంగా దుస్తులు, నోట్ పుస్తకాలు, పరీక్ష సామగ్రి, పెన్నులు పంపిణీ చేసి స్కూల్ పట్ల విద్యార్థులకు ఆసక్తి కలిగేలా చేశారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా, ఉత్తమ కవయిత్రిగా పలు అవార్డులు అందుకున్న సరిత విద్యార్థులను ఆత్మీయంగా చూసుకోవడంతో మమ్మల్ని వదిలిపెట్టి పోతున్నారా మేడం అంటూ విద్యార్థులు కంటనీరు పెట్టుకుని వీడ్కోలు పలికారు.

స్వామి వివేకానందకు నివాళి

దేవరకొండ : స్వామి వివేకానంద 122వ వర్ధంతిని గురువారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బొల్లేటి భాస్కరాచారి, అంకం చందమౌళి, రాసమళ్ల నాగయ్య, కృష్ణమాచారి, చేరిపల్లి విజయలక్ష్మి, ముసిని సత్యం, తదితరులు ఉన్నారు.

వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షుడిగా దుర్గయ్య

పెద్దవూర : వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని ఊట్లపల్లి గ్రామ వీఓఏ చిలుముల దుర్గయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం నల్లగొండలో నిర్వహించిన వీఓఏ సంఘం జిల్లా సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

అడవిదేవులపల్లిలో సామాజిక తనిఖీ

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై మూడో విడత సామాజిక (ఓపెన్ ఫోరం) తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కరుణాకర్‌రావు మాట్లాడుతూ మండలంలో 13 గ్రామ పంచాయతీల్లో వారం రోజులుగా జరిగిన పనుల రికార్డులను సంబంధిత అడిషనల్ పీడీ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో సమీక్షించనున్నట్లు తెలిపారు. అదే విధంగా నర్సరీలు, మొక్కల పెంపకంపై పంచాయతీ కార్యదర్శులు టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తగు చర్యలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాల్‌రావు, ఏపీఓ సూరానాయక్, ఎంపీఓ మోసిన్ బీన్ అహ్మద్‌లతో పాటు పలువురు సిబ్బంది ఉన్నారు.


చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చందంపేట: మండలంలోని గాగిళ్లాపురం గ్రామానికి చెందిన కూన సందీప్(32) బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ సతీష్ తెలిపారు. మృతుడు గ్రామ పంచాయతీ కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగించేవాడు.

మంత్రి సీతక్కకు బీసీ విద్యార్థి సంఘం నేతల వినతి

మిర్యాలగూడ టౌన్ : ప్రైవేట్ పాఠశాలలో అధికంగా ఫీజుల వసూళ్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం నాయకులు గురువారం మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. గురువారం మంత్రి సీతక్కను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గాదగోని మహేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో సెక్రటేరియట్‌లో కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆమెకు వినతిపత్రం అందజేశారు. అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

టీచర్లకు వీడ్కోలు



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులతో గ్రామస్తులు

అడవిదేవులపల్లి : మండలంలోని ఉల్సాయిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని బంగారిగడ్డ తండా ఎంపీపీఎస్ హెచ్ఎం శశిధర్‌రెడ్డి, ఉపాధ్యాయుడు సత్యం బదిలీ అయ్యారు. వారిని తండావాసులు ఘనంగా సత్కరించారు. విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లులు కూడా కన్నీటి పర్యాంతమయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీనాయక్ ఉన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

• అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర



మిర్యాలగూడ టౌన్ : ప్రజావాణిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర



దేవరకొండ : వార్డుల్లో సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను తక్షణమే పరిష్కరించే విధంగా అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని నల్లగొండ అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర అన్నారు. గురువారం మున్సిపాలిటీలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా 13, 30, 41, 44 వార్డుల్లో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. వై గతంలో కాని ఇటీవల కానీ ఏమైనా డెంగీ జ్వరాల కేసుల వచ్చాయా, ఇప్పుడు ఏమైనా ఉన్నాయా వైద్యసిబ్బందిని ప్రశ్నించగా వారి నుంచి ఎలాంటి సమాధానం లేకపోవడంతో వట్టి చేతులతో ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావద్దని సూచించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సిపాలిటీలోని ప్రతి వార్డుల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 398 దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రధానంగా ఈ ప్రజావాణిలో ప్రజాపాలనకు 128, రేషన్ కార్డులకు 56, పింఛన్లకు 74, డ్రెయినేజీలు, సీసీ రోడ్లు 51, పారిశుద్ధ్యం 47తో పాటు మిగిలిన దరఖాస్తులు ఇందిరమ్మ ఇండ్లు, వీధిలైట్లు, మంచినీటి సమస్య, ఇతర సమస్యలపై 42 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

వేములపల్లి : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందిస్తున్న దరఖాస్తులను అధికారులు పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావు అన్నారు. గురువారం వేములపల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శారదాదేవి, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్, ఏఎస్ఎం శైలజ, ఎఫ్ఏ తులసీ, పాల్గొన్నారు.

సమస్యలు సత్వరమే పరిష్కారం

హాలియా : ప్రజావాణిలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, మున్సిపల్ చైర్‌పర్సన్ గౌరవ అధ్యక్షుడు యడవెల్లి నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 12వార్డులలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దేవరకొండ : ప్రజావాణి కార్యక్రమంతో సమస్యలు పరిష్కారం కానున్నట్లు దేవరకొండ మున్సిపల్ కమిషనర్‌భాస్కర్‌రెడ్డి అన్నారు. ప్రతి గురువారం మున్సిపాల్టీ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నటు ఆయన తెలిపారు. గురువారం పట్టణంలోని ఆయా వార్డుల్లో వార్డు అధికారులు,వివిధ శాఖల సిబ్బంది పర్యటించి సమస్యలను గుర్తించారు. గుర్తించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఇప్పటికే ఆయా వార్డులకు సంబంధించి అధికారులను నియమించినట్లు తెలిపారు.మున్సిపల్ స్థాయిలో ఉన్న వాటిని ప్రతి సోమవారం కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో పరిష్కరిస్తామన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

చింతపల్లి : గ్రామ స్థాయిలో నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ కోరారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుజాత, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వైద్యులు, విద్యుత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలో గల వార్డులలో గల సమస్యలను పరిష్కరించడం కోసం గురువారం కమిషనర్ శ్రీనివాస్‌తో పాటు మున్సిపల్ అధికారులు వార్డుల వారీగా దరఖాస్తులను స్వీకరించారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, గర్భిణుల ఆరోగ్య సమస్యలు, శిశు ఆరోగ్య సమస్యలు, అంటువ్యాధులు, వీధి దీపాల సమస్యలు అలాంటి 18రకాల సమస్యల గురించి దరఖాస్తులు స్వీకరించారు.

90 దరఖాస్తులు స్వీకరణ

అడవిదేవులపల్లి : కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు గురువారం అడవిదేవులపల్లి మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో 13 గ్రామాల నుంచి 90 వరకు దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. రెవెన్యూకు సంబంధించిన 34 దరఖాస్తులు కాగా మిగిలిన 56దరఖాస్తులు వివిధ శాఖలకు సంబంధించినవి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

డిండి : గ్రామపంచాయతీల్లో విధులు నిర్వహించే అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికున్న సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీఓ డానియల్ సూచించారు. గురువారం జిల్లా ఉన్నతాధికారులాదేశాల మేరకు మండలంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శులు, విద్యుత్ అధికారులు, ఏఎస్ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీడీఓ కరుణాకర్‌రావు



నాగార్జునసాగర్ : పైలాన్‌కాలనీలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కమిషనర్



డిండి : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీడీఓ

పదవీకాలం ముగిసినా ప్రజల్లోనే ఉండాలి



ఎంపీపీ పుట్టల సునీతను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

వేములపల్లి : ప్రజాప్రతినిధులు తమ పదవీకాలం ముగిసినప్పటికీ ప్రజల్లోనే ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో పదవీకాలం పూర్తయిన తాజా మాజీ ఎంపీపీ పుట్టల సునీతను ఆయన శాలువాలతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. అదేవిధంగా ఎంపీటీసీ పల్లా వీరయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి, పుట్టల పెదవెంకన్న, పుట్టల శ్రీనివాస్, వల్లంపట్ల రఘూన్సీ, నాగవెల్లి మధు, రామచంద్రు, పల్లా సోవమ్మ, బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి, దైద గిరి, మాతంగి చంటి, హాజీ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



చింతపల్లి : మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య

చింతపల్లి : ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందని పీఏసీఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సలహాలు, సూచనల నివేదికను ప్రభుత్వానికి అందజేసేందుకు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. రైతు భరోసా పై రైతుల సలహాలు తీసుకోవడం జరిగిందన్నారు. రైతు సంక్షేమం కొరకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాను ప్రవేశాపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ శ్రీలక్ష్మి, వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఏవో శ్రావణకుమారి, డైరెక్టర్లు రమావత్ మధు, పాపయ్య, లక్ష్మయ్య, లక్ష్మమ్మ, రామరాజు, మల్లేష్, ఏఈవోలు మధు, మౌనిక, నర్సింహ, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు భరోసాపై అభిప్రాయాలు స్వీకరణ

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో రైతు సేవా సహకార సంఘంలో గురువారం నిర్వహించిన సమావేశంలో రైతు బంధు పథకంపై రైతుల నుంచి అభిప్రాయాలు, సలహాలు స్వీకరించారు. జిల్లా సహకార ఆడిట్ అధికారి గోలి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ నరసింహ ఆధ్వర్యంలో రైతుల నుంచి అభిప్రాయ స్వీకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బొల్లంపల్లి విష్ణుమూర్తి, ఏఓ వెంకన్న, ఏఈఓలు, సంఘం డైరెక్టర్లు నాయిని ప్రభాకర్‌రెడ్డి, మారం అశోక్‌రెడ్డి, తేలుకుంట్ల యాదగిరిరెడ్డి, ముఢావత్ శంకర్, గ్యారా శ్రీను, బాణావత్ రాజు, అమర్‌సింగ్, నర్సమ్మ, బైరెడ్డి పద్మ, మంగ్య, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్



విద్యార్థికి నగదు అందజేస్తున్న అనిల్‌కుమార్

తిరుమలగిరి(నాగార్జునసాగర్): విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని ఏకె. ఫౌండేషన్ చైర్మన్ కట్టిబోయిన అనిల్‌కుమార్ అన్నారు. పదో తరగతి ఫలితాల్లో 10జీపీ మార్కులు సాధించిన తిరుమలగిరి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఆంగోతు నంద, రమావత్ సర్దాలను వారి ఇంటికి వెళ్లి, విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఆయన శాలువాలతో, పూలమాలతో సన్మానించి ఒకొక్కరికి రూ.5వేలు అందజేశారు. ఈ సందరర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఎస్‌వో శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ కొర్ర బిచ్చునాయక్, ఉపాధ్యాయులు వినయ్‌కుమార్, అమృతయ్య, జార్జ్, భాను, రవినాయక్, పద్మ, స్వామి, మంగీల, గ్రామస్తులు శంకర్, బాలు, రవి, కోటి, రాము, శేఖర్, అనీల్, మోహన్‌రాజు, శివ పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ : దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో దొడ్డి కొమురయ్య 75వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ భుమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆనాడు దొడ్డి కొమురయ్య వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు సాగించారని చెప్పారు. ఆయన చూపిన మర్గాన్ని నేటి యువత అనుసరించి ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు, ఎండి.అంజాద్, వీరాచారి, ఊర్మిల, బాండ్ల పాండు, పిలుట్ల సైదులు, పగిడోజు రామ్మూర్తి, హరిబాబు, బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ పేపర్ లీకేజీపై కేంద్రం బాధ్యత వహించాలి



మిర్యాలగూడఅర్బన్ : ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు, నాయకులు



హాలియా : విద్యాసంస్థలను బంద్ చేస్తున్న ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నేతలు

కొండమల్లేపల్లి : నీట్ పేపర్ లీకేజి ఘటనకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం నిర్వహించిన విద్యా సంస్థల బంద్ వియవంతమైంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్‌నాయక్ మాట్లాడాఉ. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, సిద్దు, ఇద్ది రాములు, శాంతి, గణేస్, ఆంజనేయులు, మంజుల, మౌనిక పాల్గొన్నారు.

మిర్యాలగూడ : నీట్ పేపర్ లీకేజీ కుంభకోణంపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ చేయించాలని ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్ననాయక్ అన్నారు. గురువారం దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్‌లో భాగంగా దామరచర్లలోని పాఠశాలలను బంద్ నిర్వహించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విష్ణు, రాహుల్, మణికంత, రమేష్ సాగర్, అంజి, లోకేష్, సందీప్, రాకేష్, సాగర్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

హాలియా : దేశంలో విద్యారంగంపై మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా గురువారం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ సాగర్ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమావత్ శోభన్ నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగదీశ్, చందు, వర్షిత్, మహేష్, ఉన్నారు.

నాగార్జునసాగర్: నీట్, నెట్ లీకేజీపై సమగ్ర విచారణ జరుపాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో మున్సిపాల్టీ పరిధిలోని పాఠశాలలు, కళాశాలల బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మునినాయక్, అభిషేక్, బాలాజీనాయక్, సురేష్, ఖాసీం, ధనుష్, వంశీ, సంయుత్, ఇర్ఫాన్, శివ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండలంలో ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో చేపట్టిన దేశ వ్యాప్త విద్యా సంస్థల బంద్ విజయవంతం అయ్యింది.ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు పాఠశాలలు మూసివేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షకార్యదర్శులు రాము, దున్న రవి, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు శివ, మహేష్, అజయ్, అనిల్ పాల్గొన్నారు.

చింతపల్లి : మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంషొద్దీన్ మాట్లాడుతూ నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు పరీక్ష ఫీజును వెనక్కి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, అరవింద్, ఎండి.జావిద్, చింతపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నష్టపరిహారం ఇవ్వాలి

దేవరకొండ : నీట్, నెట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ దేవరకొండలో విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, వెంకటేష్, శ్రీకాంత్, లక్ష్మణ్, సాయి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

డిండి: నీట్‌లో జరిగిన అక్రమాలు, పేపర్ లీకేజీని వ్యతిరేకిస్తూ పలు విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు గురువారం మండలంలో చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎనమల నవీన్, ఏఐఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు వినయ్ కుమార్ మహిముద్, అనిల్, భాను, శ్రీకాంత్, సైదులు, గణేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

పెద్దవూర: నీట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన విద్యా సంస్థల బంద్ మండలంలో విజయవంతమైంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలను బంద్ చేసి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ శోభన్‌బాబు, డివిజన్ కార్యదర్శి కోరె రమేష్, నాయకులు సంతోష్‌నాయక్, గణేష్, అఖిల్, జగదీష్, వర్షిత్, మహేష్, వసంత్, పాల్గొన్నారు.

వేములపల్లి : నీట్ పేపర్ లీకేజీలను నిరసిస్తూ గురువారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ గురువారం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో జిల్లా యాదగిరి, పఠాని శ్రీను, బొంగర్ల వినోద్, సంపత్, అంజి, సోమేష్, రాహుల్, శివ, మణిదీప్, సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన దేశ వ్యాప్త బంద్‌లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన విద్యాంస్థల బంద్ విజయవంతం అయింది. విద్యార్థి సంఘాలు ముందస్తుగానే సమాచారం ఇవ్వడంతో విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ, డీవైఎఫ్ఐ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర సైదానాయక్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఆరిఫ్, డివైఎఫ్ఐ నాయకులు వదూద్, జగన్, సుమాన్, వంశీ, మనీ, ప్రసన్న ఉన్నారు.

నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలి

నీట్ పేపర్ లీకై నందున రద్దుచేసి తిరిగి నీట్ పరీక్షను నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు లింగానాయక్ అన్నారు. గురువారం విద్యా సంస్థల బంద్‌లో భాగంగా స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, బూక్యా వంశీధర్, శ్రీకాంత్, శ్యామ్‌సుందర్ ఉన్నారు.

పదవీ విరమణ పొందిన ప్రజా ప్రతినిధులకు సన్మానం



పెద్దవూర : ప్రజా ప్రతినిధులను సన్మానిస్తున్న అధికారులు



చందంపేట : సన్మానం పొందిన ప్రజాప్రతినిధులతో అధికారులు

పెద్దవూర : ఐదేళ్ల పదవి కాలాన్ని పూర్తి చేసుకున్న ఎంపీపీ, ఎంపీటీసీలకు గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారి ఎం.వెంకయ్య, ఎంపీడీఓ అబ్దుల్ హఫీజ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారిని పూలమాల, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా పలువురు ఐదేళ్ల పదవి కాలంలో తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. సన్మానం పొందిన వారిలో ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పులిమాల కృష్ణారావు, ఎంపీటీసీలు జటావత్ జ్యోతికృష్ణ, దేవసాని లక్ష్మమ్మ, రమావత్ శ్రీరాములు, గోదాల నారాయణరెడ్డి, తరి లక్ష్మమ్మ, కో–ఆప్షన్ సభ్యుడు ఎస్‌కే బషీర్, శాంతిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి, మేరెడ్డి జైపాల్‌రెడ్డి, నడ్డి లింగయ్య, వడ్లపల్లి నర్సిరెడ్డి, రవినాయక్, శంకర్ పాల్గొన్నారు.

చందంపేట : పదవి కాలం ముగిసిన నేరెడుగొమ్ము మండల ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను గురువారం నేరెడుగొమ్ము ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఎంపీడీఓ సరోజ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బిక్కునాయక్‌తో పాటు జెడ్పీటీసీ బాలునాయక్, మాజీ ఎంపీపీ పద్మా హన్మానాయక్‌లతో పాటు ఎంపీటీసీలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజి వైస్ ఎంపీపీలు ఆరెకంటి ముత్యాలమ్మ, రమేష్‌నాయక్, కోఆప్షన్ సభ్యుడు పాషా, ఎంపీటీసీలు యుగేందర్‌రెడ్డి, చంటి, శ్రీకాంత్, ఏపీఓ, ఎంపీఓ పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



పూజల్లో పాల్గొన్న రవీంద్రకుమార్



కేసీఆర్‌తో మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గురువారం కలిశారు. ఎర్రవెల్లిలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణ, తదితర రాజకీయ అంశాలపై కేసీఆర్‌తో మాట్లాడి నట్లు రవీంద్రకుమార్ తెలిపారు.ఆయన వెంట పలువురు జిల్లా నేతలు ఉన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

కొండమల్లేపల్లి : దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం కొండమల్లేపల్లి మండలంలోని పెండ్లిపాకల గ్రామంలో ద్వితీయ బొడ్రాయి పండుగలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేసాని లింగారెడ్డి, రమావత్ తులసిరాం, బొడ్డుపల్లిష్ణ, నేనావత్ శంకర్‌నాయక్, పరమేష్, రాంబాబు, ఎల్స్య, కొండల్, వెంకటయ్య, రామాంజనేయులు, సాయిబాబా, హరికృష్ణ, వెంకటేష్, భీమా, కోటేష్ పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

మిర్యాలగూడ అర్బన్ : అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.షోయబ్ అన్నారు. గురువారం నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలివెళ్లకుండా టీఆర్ఎస్వీ నాయకులను అరెస్టు చేశారు. ఈ నిరసన తెలిపేందుకు వెలుతున్న మమ్ములను అక్రమ అరెస్టులు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్‌నాయుడు, శ్రీకాంత్, దత్తునాయక్ ఉన్నారు.

బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్

చింతపల్లి : నిరుద్యోగ సమస్యలపై ఈనెల 5న చేపట్టనున్న ధర్నా నేపథ్యంలో బీజేవైఎం నాయకులు తరలివెళ్లకుండా గురువారం చింతపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. శుక్రవారం అరెస్టయిన వారిలో బొడుడ మహేష్, ప్రదీప్, గజ్జి అభినవ్, శ్రీశైలం, మహేందర్ తదితరులున్నారు.

మండలాలకు ప్రత్యేక అధికారుల నియామకం

మిర్యాలగూడ : మండల పరిషత్ ప్రజాప్రతినిధుల పదవికాలం పూర్తికావడంతో ప్రభుత్వం మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. మిర్యాలగూడ మండల ప్రత్యేకాధికారిగా పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జూలకంటి వెంకట్‌రెడ్డిని నియమించారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించగా ఎంపీడీఓ శేషగిరిశర్మ, సిబ్బంది ఆయనను ఆహ్వానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సత్వరమే పరిష్కరిస్తామన్నారు.

తిరుమలగిరి ప్రత్యేక అధికారిగా కిరణ్‌కుమార్

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండల ప్రత్యేక అధికారి(స్పెషల్ ఆఫీసర్)గా జిల్లా కో ఆపరేటివ్ అధికారి కిరణ్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ, మండల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన కిరణ్‌కుమార్‌కు ఎంపీడీఓ బోనగిరి రమేష్ శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

పెద్దవూర మండల ప్రత్యేకాధికారిగా వెంకయ్య

పెద్దవూర : మండల ప్రత్యేక అధికారిగా జిల్లా మత్స్యశాఖ అధికారి మొలుగూరి వెంకయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. కొత్త పాలక వర్గాలు ఏర్పాటు అయ్యే వరకు మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయనకు మాజీ ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి , ఎంపీడీఓ అబ్దుల్ హఫీజ్‌లు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

అనుముల ప్రత్యేక అధికారిగా సత్యనారాయణ

హాలియా : అనుముల మండల ప్రత్యేక అధికారిగా సత్యనారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఐదేళ్ల పాటుగా ఎంపీటీసీలుగా కొనసాగిన ప్రజాప్రతినిధుల పదవి కాలం ఈనెల 4న ముగియడంతో మండల పరిషత్‌లకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు అనుముల మండల ప్రత్యేక అధికారిగా సత్యనారాయణ తన బాధ్యతలను స్వీకరించారు.